సాక్షి
ఆదివారం । 23 । మార్చి । 2025

# సర్వతోముఖాభివృద్ధికి ఉన్నత విద్య దోహదం

## ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఉన్నత విద్య వ్యక్తి సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడుతుందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. శనివారం ఇక్కడి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'హయ్యర్ ఎడ్యుకేషన్'అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యా రంగంలో డిజిటలైజేషన్, సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్ర, సాంకేతిక రంగాలు అమూల్యమైనవని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు. కళాశాల సెక్రటరీ గడ్డం వినోద్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి బాటలు వేయాలని అధ్యాపకులకు సూచించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ ఎంత పెద్ద చదువు చదివినా వ్యక్తిత్వం నశిస్తే సర్వం కోల్పోవలసి వస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సరోజావివేక్, ప్రొఫెసర్ అమర్‌దీప్ కౌర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టా శేఖర్, ప్రొఫెసర్ రామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.




సెమినార్‌లో మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

ఆదివారం | హైదరాబాద్
23.03.2025
www.v6velugu.com
ప్రభాత
వెలుగు



సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, ఇతర ప్రొఫెసర్లు, కాలేజీ సిబ్బంది

# విద్యార్థి జీవితంలో ఉన్నత విద్య చాలా కీలకం

- హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి

**ముషీరాబాద్, వెలుగు:** విద్యార్థి జీవితంలో ఉన్నత విద్య చాలా కీలకమని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి చెప్పారు. శనివారం బాగ్ లింగంపల్లిలోని కాకా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఉన్నత విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర' అనే అంశంపై రెండు రోజుల నేషనల్‌సెమినార్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి పాల్గొని స్టూడెంట్లకు పలు సూచనలు చేశారు. సందేహాలను నివృత్తి చేశారు. ఉన్నత విద్యతో అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని కాలేజీ సెక్రెటరీ, ఎమ్మెల్యే గడ్డం వినోద్ సూచించారు. కరస్పాండెంట్ డాక్టర్ సరోజ వివేక్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అనేక అంశాలపై లోతుగా అన్వేషణ చేయాలన్నారు. ప్రతిఒక్కరి జీవితంలో విశ్లేషణ చాలా అవసరమన్నారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ.. విద్యతోనే సమాజ అభివృద్ధి జరుగుతుందని, నేషనల్ సెమినార్లతో విద్యార్థుల ఆలోచనా విధానం మెరుగుపడుతుందని తెలిపారు. పంజాబ్ సెంట్రల్ యూనివర్సిటీ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఆమన్ దీప్ కౌర్ పాల్గొని పలు విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం ఫ్యాకల్టీ స్టూడెంట్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రొఫెసర్ రామకృష్ణ, ప్రొఫెసర్ రాధిక, ప్రిన్సిపాల్ మట్ట శేఖర్, కోకన్వీనర్ రూప, స్టూడెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కరస్పాండెంట్ సరోజ వివేక్